# పత్రికా ప్రకటన

**ప్రజలకు సత్వర, సమర్ధవంతమైనన సేవలందించేలా కమాండ్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్ రూపొందించాలి.**

**- రాష్ట్ర మానవ వనరుల శాఖా మాత్యూలు గంటా శ్రీనివాసరావు**

**- విపత్తులు, అత్యవసర సమయాలలో సిసిసి వినియోగపడాలి.**
**- రూ.100 కోట్లుతో కమాండ్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాటు.**
**- అవసరం అనుకుంటే స్టేక్ హోల్డర్స్ సమావేశాలు.**
**- నగరానికి ఉపయోగకరంగా త్రాగునీరు, యు.జి.డి., ఇ-గవర్నెన్స్**
**- నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేల విజ్ఞప్తి.**
**- తప్పనిసరిగా పరిష్కరిస్తామని గంటా ఆదేశం.**
**- జి.ఐ.ఎస్. ఇంటిగ్రేషన్‌పై ఎ.యు. ప్రొఫెసర్ పి.రాజేంద్రప్రసాద్**

**విశాఖపట్నం అక్టోబర్ 21:** ప్రజలకు సత్వర, సమర్ధవంతమైనన సేవలందించేలా కమాండ్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్ రూపొందించాలని రాష్ట్ర మానవ వనరుల శాఖా మాత్యూలు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం అయికాం ప్రతినిధులు వైజాగ్ స్మార్ట్ సిటీ ప్రతిపాదన గురించి రూపొందించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను వివరించారు. విపత్తులు అత్యవసర సమయాలలో సిసిసి (కమాండ్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్) ప్రజలకు పూర్తి స్థాయిలో సత్వరం వినియోగపడేలా తీర్చి దిద్దాలని ఆదేశించారు. జూన్ 25వ తేదీన జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించినట్లు వివరించారు. 5,6 నెలల్లో సిసిసి భవనానికి ఏర్పాట్లు చేస్తున్నామని అప్పటికి అన్ని వివరాలతో, స్టేక్ హోల్డర్‌తో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రణాళిక ఖరారు చేయాలని పేర్కొన్నారు. సుమారు 2 కోట్లతో కమాండ్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. నగర ప్రజలకు ఉ పయోగపడేలా త్రాగునీరు, యు.జి.డి. ఇ-గవర్నెన్స్‌ను సమగ్రమైన ప్రణాళికగా రూపొందించాలని సూచించారు. ఐకామ్ డైరెక్టర్ విశాల్ కుంద్ర వివరాలను అందజేశారు. శాసనసభ్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం పి.విష్ణుకుమార్ రాజు అనకాపల్లి శాసనసభ్యులు పీలా గోవిందసత్యనారాయణ, విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. పార్లమెంట్ సభ్యులు కె.హరిబాబు సిసిసిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మంత్రి గంటా మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి నియోజకవర్గాల అభివృద్ధికి స్మార్ట్ సిటీ కమాండ్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్ లక్ష్యంగా వివరించారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి.ఐ.ఎస్.ఇంటిగ్రేషన్, సర్వే కార్యక్రమ లక్ష్యాలను గురించి పి.రాజేంద్రప్రసాద్ కూలంకషంగా వివరించారు.

సమావేశంలో ఐకామ్ ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన స్టేక్ హోల్డర్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎ.డి.సి.జెన్ జి.వి.వి.ఎస్.మూర్తి, ఎస్.ఎస్.వర్మ, మంగపతిరావు, చీఫ్ ఇంజినీరు డాక్టర్ వి.చంద్రయ్య, అధికార్లు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

-పౌర సంబంధాల అధికారి